# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 47 | పేజీలు: 5 | వెల: రూ.4/- | గురువారం 9 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## అందుబాటులోకి టిటిడి క్యాలెండర్లు, డైరీలు

### ఎంపిక చేసిన ప్రాంతాల్లో అమ్మకాలు

**తిరుమల, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం) :** తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో, తితిదే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే తెలిపింది. తిరుమల, తిరుపతిలోని దేవస్థానం పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న సేల్స్ కౌంటర్, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలోని ధ్యాన మందిరం, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాలు, తిరుచానూరు లో ఉన్న తితిదే పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయాల్లో, బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, వేలూరు, రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని తితిదే కళ్యాణ మండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే వెల్లడించింది.




# బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ వాయిదా

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
- విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు
- సమగ్ర కులగణన.. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం... ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..
- అసెంబ్లీ తీర్మానాలపై ఆరా

**హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ..మిగతా 2లో

# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

### హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు

### అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు



**హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ ..మిగతా 2లో



# అడ్లూరికి పొన్నం క్షమాపణ

### కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

### పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ

### కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన

**హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం ..మిగతా 2లో

# కాంగ్రెస్ మోసాలను బాకీ కార్డ్ ఉద్యమంతో ప్రజలకు వివరిస్తాం

### ప్రస్తుత పాలకులకు బుద్ధి వచ్చేలా కార్యక్రమాలు..

### బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్,అక్టోబర్08 (నమస్తే ఉదయం) :**

కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణ ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ కృతనిశ్చయంతో పని చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పాలకులకు ప్రజల సమక్షంలో బుద్ధి చెబుతామని అన్నారు.అందుకు బీఆర్ఎస్ పార్టీ 'బాకీ కార్డ్' ఉద్యమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో "బాకీ కార్డు ఉద్యమం" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను విస్మరించడం,ప్రజలను మభ్యపెట్టడం తీవ్రంగా ఖండించారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీయాలని,ప్రజాస్వామ్య బదిలీకి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమని తెలిపారు.ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ ఉందో తెలిసేలా "కాంగ్రెస్ బాకీ కార్డు" లు ప్రతి గడపగడపకు ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా గతంలో "మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారని,అదే ఇవాళ నిజమైందని కార్తీక్ రెడ్డి అన్నారు.మొదటి కేబినేట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారు కానీ ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు.బాండ్ పేపర్లు,ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క నేడు మాట దాటవేస్తున్నారని మండిపడ్డారు.ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధును కూడా బంద్ చేస్తారని హెచ్చరించారు.కాంగ్రెస్ అసమర్ధ పాలనలోరైతులు,నిరుద్యోగులు,మహిళలు,వృద్ధులు..ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని కార్తీక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్,రాము యాదవ్,గుమ్మడి కుమార్,ముఖిత్ చందా,మైసిరెడ్డి,భూదేవి,అరుణ రెడ్డి,సరిత,పద్మ, భాగ్యమ్మ, పుష్పమ్మ,సుగుణమ్మ,లావణ్య,భగవాన్ దాస్,బాలరాజు యాదవ్,ఆర్ కుమార్,మహేందర్ ముదిరాజ్,ఉప్పల్ శీను,సింహాద్రి,రాములు,భాస్కర్,సునీల్,బొంబాయి రవి,లయన్ కార్తీక్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శివ ముదిరాజు,కే.జగదీష్,గంజి రాజు,శ్రీకాంత్,మహేష్ యాదవ్,శ్రీనాథ్ యాదవ్,రవీందర్,మహేష్,అశోక్ కుమార్,వెంకటరమణ, భరత్,సంపత్,శేఖర్, మల్లేష్, రాజు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బంగారం దూకుడు

### రోజురోజుకు సరికొత్త రికార్డు

### తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక

2

# జాతీయ భద్రతలో కాంగ్రెస్ రాజీ

### ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు

### ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు

### తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

2



# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి...

పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు




సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.



## జాతీయ భద్రతలో కాంగ్రెస్ రాజీ

ముంబై, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)

2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన మొదటి పేజీ తరువాయి...

ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.

ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్

తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు.

ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

## భారాస శ్రేణులకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం

హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)




జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉ పయోగించు కోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర నేతలు హాజర య్యారు. "ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. ఉ దయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుంది" అని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం.

## బీసీ రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ

### నేటి తీర్పు ఎలా ఉంటుందో అన్న టెన్షన్



హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ వాయిదా పడింది. అయితే విచారణ ప్రారంభమైన కాసేపటికే వాయిదా వేస్తూ ధర్మాసనం ప్రకటించింది. మధ్యాహ్నం 12.30 గంటలకు వాయిదా వేసింది హైకోర్టు. తొలుత విచారణ ప్రారంభమవగానే.. రిజర్వేషన్లపై ప్రస్తుత పరిస్థితి ఏంటని ప్రశ్నించింది హైకోర్టు. సుప్రీంకోర్టులో జరిగిన విచారణపైనా హైకోర్టు ధర్మాసనం ఆరా తీసింది. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని పేర్కొన్న ధర్మాసనం.. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి మధ్యాహ్నం హైకోర్టు విచారించింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. కాగా, బీసీ రిజర్వేషన్లపై అంశంపై తెలంగాణ హైకోర్టు తీర్పు ఎలా ఉం టుందో అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపనుంది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యం తేలనుంది. సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం.. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి అవకాశం లేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగాయి. బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది ప్రభుత్వం. హైకోర్టు ఒకవేళ ఈ జీవోను కొట్టివేస్తే స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడే అవకాశం ఉంది.

## బంగారం దూకుడు

### రోజురోజుకు సరికొత్త రికార్డు తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక

హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)



ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నా యి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉ ంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం.



## బాల కార్మికులను పాఠశాలలో చేర్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8(నమస్తే ఉదయం) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా బుధవారం ధరూర్ మండలం పరిధిలో ఆయా గ్రామాలలో వ్యవసాయ పొలాలలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను గుర్తించి, సంబంధిత పాఠశాలలో చేర్పించారు. అలాగే పాతపాలెం లోని పొలం లో పనిచేస్తున్న ఒక బాల కార్మికుడిని డ్రాపౌట్ గుర్తించి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు మరియు చైల్డ్వెల్ఫేర్డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశా లలో అందించబడుతున్న మధ్యాహ్న భోజనంలో ఆహార నాణ్యత, విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ మాట్లా డుతూ, "బాలల శ్రమ నేరంగా మాత్రమే కాకుండా, వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అంశమని, ప్రతి ఒక్కరూ దీనిపై చైతన్యం కలిగి ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి మరియు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు జయన్న, సురేష్ పాల్గొన్నరు.



సమస్యలపై పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

## సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో ఓ బాలుడు మృతి



బుద్వేల్, అక్టోబరు 8 (నమస్తే ఉ దయం) : కరెంటు షాక్ తో ఓ బాలుడు మరణించాడు. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి. బీహార్ కు చెందిన మహ్మద్ బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి మొఘల్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. వారు ఉంటున్న నివాసం పైన ఆరేసిన బట్టలు తీయడానికి మహ్మద్ కుమారుడు తౌఫిక్(15) మంగళవారం రాత్రి ఇంటిపైకి ఎక్కాడు. వర్షం పడటంతో బట్టలు తీస్తుండగా ఇంటి పై నుంచి ఉన్న కరెంటు తీగెలకు తగిలి షాక్ కు గురైనాడు. ఈ ప్రమాదంలో తౌఫిక్ మరణించాడు. మైలార్దేవుపల్లి పోలీసులను ఈ విషయమై వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

## తాను నివాసం ఉంటున్న ఇంట్లో పడుకున్న సమయంలో ఓ యువకుడు హత్య



హత్యకు గురైన యాసీర్.. యాసీర్

బుద్వేల్, అక్టోబరు 8 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ ఫోర్ట్యూ కాలనీ లో నివాసం ఉండే ఓ యూ ట్యూబ్ రిపోర్టర్ దారుణ హత్యకు గురైనాడు. తాను నివాసం ఉండే ఇంట్లో పడుకున్న అతన్ని కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ హత్య తెలిసిన వారి పనై ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. ఓ యూ ట్యూబ్ చానెల్ లో రి పోర్టర్ గా పనిచేస్తున్న యాసీర్ (28) నలభై సంవత్సరాల వయస్సు కలిగి నలుగురు పిల్లలు ఉన్న మహిళ తో కలసి ఫోర్ట్యూ కాలనీలో సహ జీవనం చేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆ మహిళతో యాసీర్ కు గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి ఇంట్లో పడుకున్న యాసీర్ ను ఇం ట్లో నివాసం ఉండే వారే కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలిసింది. తాను సహజీవనం చేస్తున్న మహిళ పెద్ద కొడుకు ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని రాజేంద్రనగర్ పోలీసులు అనుమానిస్తున్నారు. ఒకటి రెండు రోజులలో నిందితున్ని పట్టుకుంటామని అన్నారు. కేసును రాజేంద్రనగర్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## భూగర్భ జలాల పెంపు కై విస్తృత చర్యలు చేపట్టాం: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08(నమస్తే ఉదయం):జిల్లాలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలని నిర్వహించామని,తద్వారా భూగర్భ నీటిమట్టంలో గణనీయంగా మార్పు వచ్చిందని,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.భూగర్భ జల అంచనా సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగింది.జిల్లా భూగర్భ జలాధికారి సిఎచ్.నర్సింహులు జిల్లా లో గల భూగర్భ వనరుల వివరాలను వివిధ శాఖల అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ. వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యం తో జిల్లా లో భూగర్భ జల వనరులను సంరక్షించడంతో పాటు, భూగర్భ జలాలను పెంపొందించడానికి జిల్లాలో గణనీయంగా ఇంకుడు గుంతల నిర్మాణం, సోక్ పిట్స్ మొదలగు చర్యలను తీసుకున్నమన్నారు.భూగర్భ జల వనరుల సంరక్షణ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని.. అలాగే భూగర్భ జలవనరులను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. అదే విధంగా, భూగర్భ జల ఉపసంహరణ నిబంధనలు %-% 2023 (గ్రౌండ్వాటర్ ఎక్స్‌ట్రాక్షన్ రూల్స్ %-% 2023) నిబంధనలను సంబంధిత శాఖల అధికారులు సమర్ధంగా అమలు చేయాలన్నారు.ఈ సమావేశం లో డిఆర్డీఓ, డిఏఓ, డిసిఓ, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



భూగర్భ జలాల సంరక్షణ సమావేశం లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్


జనగామ పట్టణంలో పలు హెూటల్స్,
ఫస్ట్ ఫుడ్ సెంటర్స్ ను తనిఖీ చేస్తున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు

# ఆహార పరిశుభ్రతను ఉల్లంఘించితే కఠిన చర్యలు

## హెూటళ్ల యజమానులను హెచ్చరించిన ఫుడ్ సేఫ్టీ అధికారి వినీల్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆహార పరిరక్షణ విభాగం అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్నటు వంటి వివిధ రకాల హెూటళ్ల పైన ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆహార పరిశుభ్రతను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఆహార పరిశుభ్రత ను ఉల్లంఘించితే కఠిన చర్యలు తీసుకుంటామని, హెూటళ్ల యజమానులను ఫుడ్ సేఫ్టీ అధికారి వినీల్ కుమార్ హెచ్చరించారు.హెూటళ్ల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సిబ్బందికి క్యాప్స్, డ్రెస్ కోడ్ ఉండాలని, హ్యాండ్ బ్లౌసేస్ వాడాలని సూచించారు.ఈ సందర్భంగా 12ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు, హెూటల్ లను తనిఖీ చేసి 13వేల రూపాయలు జరిమానాలు విధించారు.ఈ తనిఖిలో జిల్లా ఆహార పరిరక్షణ అధికారి తో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులి శేఖర్, సానిటరీ జవాన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎం గోదాం ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (నమస్తే ఉదయం): ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ ఏఓ శ్రీకాంత్, జనగాం తహసీల్దార్ హుస్సేన్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.**

# మాజీ కౌన్సిలర్ మారం లక్ష్మీనారాయణ మృతి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం):: జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారం లక్ష్మీనారాయణ ( 94)గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉండి హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందారు.దివంగత లక్ష్మీనారాయణ జనగామ పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత రెండవ కౌన్సిల్లో సభ్యునిగా ఎన్నికయ్యారు అప్పటి చైర్మన్ వెన్నం వెంకట నరసింహారెడ్డికి సన్నిహితులలో ఒకరిగా ఉండే వీరు పట్టణ అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం వహించారు. సామాజిక స్పృహ కలిగిన లక్ష్మీనారాయణ లయన్స్ క్లబ్ జనగామ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు 1976లో క్లబ్ ఆవిర్భావం నుండి సభ్యునిగా కొనసాగిన వీరు అధ్యక్షునీ వరకు బాధ్యతలు నిర్వహించారు. లయన్స్ సంస్థలో జీవిత సభ్యునిగా చేరారు. ఆయనకు నలుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరి మృతి పట్ల పుర ప్రముఖులు, లయన్స్, ఆర్య వైశ్య నాయకులు అనేకమంది సంతాపం తెలిపారు. వీరి కుటుంబానికి సన్నిహితులైన 320హెచ్ జిల్లా మాజీ గవర్నర్ పబ్బా రవీంద్రనాథ్ గుప్తా హైదరాబాద్ నుండి వచ్చి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్తా ఆయన సహచరులతో కలసి లక్ష్మీనారాయణ పార్థివదేహం పై పుష్పగుచ్చాలు పెట్టి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి మృతి పట్ల సంతాపము తెలిపిన వారిలో లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి , కన్న పరశురాములు, మాజీ కౌన్సిలర్ లు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ధర్మపురి శ్రీనివాస్, పోకల లింగయ్య, ఎర్రమల్ల సుధాకర్ పుర ప్రముఖులు ఫజ్జూరి గోపయ్య, జయహరి,కృష్ణ జీవన్ బజాజు, కుతాటి ఉప్పలయ్య, కసం సుకుమార్, లక్ష్మి నర్సయ్య, నాగబండి రవీందర్, రామిని శ్రీనివాసులు, బుద్ద రమేశ్, అల్లాడి ప్రభాకర్ రావు తదితరులున్నారు.




ఓట్ చోరీ పై ప్రచార పత్రం చూపిస్తున్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

# ఓటు చోర్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

## బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 8 (నమస్తే ఉదయం)ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఏఐసిసి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వార ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు. పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ఇందుకు నాయకులు, కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రోద్బలంతోనే చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి

## జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి:కెవిపిఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (నమస్తే ఉదయం) : ఆర్ఎస్ఎస్, బిజెపి ఇటీవల కాలంలో దేశ యువతలో నింపుతున్న విద్వేషాల ఫలితంగా నే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయ్ పై షూ తో దాడి జరిగిందని, ఈ దాడికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి బాధ్యత వహించాలని కెవిపిఎస్ జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుటి దేవదానం, బొట్ల శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని, ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని మండిపడ్డారు. దళితుడుగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా ఉండటాన్ని ఆర్ఎస్ఎస్, బిజెపి జీర్ణించు కోలేకపోతుందన్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్ 100 ఏళ్ల వేడుకలకు జస్టిస్ గవాయి తల్లిని ఆహ్వానించ గా ఆమె తిరస్కరించి నందుకు గాను యూపీలో బిజెపి సర్కార్ బుల్డోజర్లతో ఇండ్లను కూల్చి వేస్తున్న సందర్భంగా జస్టిస్ గవాయి బుల్డోజర్ న్యాయం చెల్లదు రాజ్యాంగ న్యాయం చెల్లుతుందని తీర్పునివ్వ డం, మరికొన్ని న్యాయ తీర్పుల ఆధారంగా ఆర్ఎస్ఎస్, బిజెపి ఒక పథకం ప్రకారం సిజెఐ గవాయి పై కక్ష పెంచుకొని ఉద్దేశ పూర్వకంగా దాడి చేసిందన్నారు. సనాతన ధర్మాన్ని అడ్డుకునే వారందరినీ ప్రతిఘటిస్తామని న్యాయవాది రాకేష్ కిషోర్ మాట్లాడుతున్నాడు అంటే దాని వెనకాల ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని బహిర్గతమైంద న్నారు. ఇది వ్యక్తి విసిరిన చెప్పు కాదు ఆర్ఎస్ఎస్ విసిరిన అగ్రకుల ఆధిపత్య విషసర్పమన్నారు. ఈ దాడి రాజ్యాంగం పైన, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పైన అత్యున్నత న్యాయస్థానం పైన జరిగిన దాడిగా పరిగణించా లన్నారు. ఇలాంటి దాడులతో జస్టిస్ గవాయిని బెదిరించడానికి ప్రయత్నం చేస్తే ఆయన ప్రతి సమాధా నం తప్పక చెబుతార న్నారు. దేశ ప్రజలు ఛీఫ్ జస్టిస్ బిఆర్.గవాయికి అండగా నిలబడతారన్నారు. అత్యున్నత న్యాయ స్థానాలలో కూడా ఆర్ఎస్ఎస్ మూక దాడులు ఆగట్లేదన్నారు. భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి అనేక కీలక తీర్పులు ఇచ్చే జస్టిస్ గవాయ్ దళితుడు కావడం వల్లే ఈ వివక్షకు ఒడిగడుతు న్నారన్నారు. సనాతన ధర్మంలో సమానత్వం ఉందా.? అని ప్రశ్నించారు. సనాతన ధర్మంలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, కుల వివక్ష, అసమానతలు తప్ప సనాతన ధర్మంలో సమానత్వం లేదన్నారు. ఈ దేశంలో ఎన్ని మత ధర్మాలు ఉన్నప్పటికీ అవి వ్యక్తి గతంగానే అమలు చేసుకోవచ్చని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు రాజ్యాంగ బద్ధంగా మెదులు కోవాలని ఆయన సూచించార న్నారు. ఈ దాడి పై భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెదవులతో ఖండించడమే కాదు పూర్తి బాధ్యత వహించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ను ఆకాశం ఎత్తుకు ఎత్తిన ప్రసంగం ఇటీవల వందేళ్ల ఆర్ఎస్ఎస్ వేడుకల సందర్భంగా దేశ యువ తరంలో రెచ్చగొడుతు న్నటు వంటి విష బీజాల వల్ల ఈ దాడులు జరుగుతున్నాయ న్నారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం లోనే అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తికి రక్షణ లేకుండా పోయింద న్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నీచ సంస్కృతికి ఈ భౌతిక దాడి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజుల క్రిందట సిద్దిపేటలో ఇద్దరు వ్యక్తులు ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాదులు సామాజిక మాధ్యమాలలో జస్టిస్ గవాయిపై అనుచిత వ్యాఖ్యలు చేసి కించ పరిచారన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ వెనుకాల ఉన్న లాయర్లంద రూ జస్టిస్ గవాయ్ ఎడల ఈ వైఖరి కలిగి ఉన్నారనటానికి ఈ దాడి రుజువు చేస్తుందన్నారు. జస్టిస్ గవాయి పై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది కాదన్నారు. అది ప్లాన్ ప్రకారం ఆర్ఎస్ఎస్ ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులేనని, తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ యొక్క బార్ కౌన్సిల్ సభ్యత్వం శాశ్వతంగా రద్దు చేయాలని అతని పై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండించాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత నాయకులు పొన్నగంటి చిరంజీవి, గండి నాగరాజు, కెవిపిఎస్ నాయకులు గడ్డం యాదగిరి పాము శ్రీకాంత్, బొట్ల నాగేష్, కొయ్యడ చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.



కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి ని కండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

## విద్యార్థినీలకు పోక్సో చట్టం, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి

# అవగాహన పెంపొందించుకోవాలి



విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

### సైబర్ మోసాలు గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు బంధువులకు అవగాహన కల్పించాలి

కొత్తకోట అక్టోబర్ 8 (నమస్తే ఉదయం) విద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవి, ఉన్నతస్థాయికి ఎదగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని వనపర్తిజిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు,బాల్యవివాహాలు పోక్సో నేరాల గురించి బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,సమాజంలో చిన్నారులపై నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పిల్లలకి థర్డ్ పేరంట్ గా వ్యవహారించాలని, వారిపై ఎల్లప్పుడూ ఒక దృష్టి పెట్టి తప్పుడు మార్గంలో వెళ్లకుండా చర్య తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాల, పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫోక్సు చట్టాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ మీద అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని తెలియజేశారు. సమాజంలో అందరూ కలిసికట్టుగా ఒక అంశాన్ని లేవనెత్తినప్పుడే నేరాలు జరగకుండా నివారించవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించి పోక్సో చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చక్కటి వనపర్తి నిర్మాణానికి కృషి చేయాలని తెలియజేశారు. చిన్నారులపై జరిగే అఘాయిత్యాలపై ప్రతి ఒక్కరూ గలం విప్పాలని చెప్పారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ...ఆన్లైన్ మోసాలు, సైబర్ మోసాలు ఉపాధ్యాయులు విద్యాసంస్థలలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులను , వారి కుటుంబ సభ్యులకు అప్రమత్తం చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, ఆనంద్, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, హిమబిందు, కొత్తకోట వైద్యాధికారి, ఆసియాబేగం అప్పరాల వైద్యాధికారి, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రవి పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని

# బాకీ కార్డు ఉద్యమాన్ని చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు

బుద్వేల్, అక్టోబరు 8 (నమస్తే ఉదయం) : కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణ ప్రజలకు వివరించడానికి బీఆర్ఎస్ పార్టీ భాకీ కార్డు ఉద్యమాన్ని చేపట్టిందని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లిలో బుధవారం ఆయన భాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీలను వివరిస్తు వాటిని నెరవేర్చక పోవడంతో ప్రజలకు ఎంతెంత భాకీ ఉన్నారో వివరిస్తు భాకీ కార్డులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను విస్మరించారన్నారు. మహిళలకు నెలకు రూ. 2500లు ఇస్తానని చెప్పారని, 22 నెలలుగా రూ. 55వేలు భాకీ పచారన్నారు. వికలాంగులకు పెంచుతానన్న ఫెనన్ భాకీ ఉన్నారన్నారు. వృద్ధులకు ఫెన్షన్ పెం చుతామన్నారని, కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా యువతులకు తులం బంగారం ఇస్తానన్నారని.విద్యార్థినులకు స్కూటీ లు ఇస్తామన్నారని, నిరుద్యోగులకు నిరుద్యోగ బృతీ, రెండు లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డు ద్వారా విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల కార్డు భాకీ ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పినట్లు మోసపోతే గోస పడతామన్న మాట నేడు నిజమైందన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారని, 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగిన ఆ ఊసే లేదన్నారు. బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు నేడు మాట దాటవేస్తున్నారని వాపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే రైతు బందు కూడా బంద్ చేస్తారని అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, నాయకులు డి.రమేశ్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, గుమ్మడి కుమార్, అబ్దుల్ ముఖీద్ చందా, మైసిరెడ్డి, భూదేవి. అరుణరెడ్డి, సరిత, పద్మ, భాగ్యమ్మ, పుష్పమ్మ, సుగుణమ్మ, లావణ్య, భగవాన్దాస్, తదితరులు పాల్గొన్నారు.




కాంగ్రెస్ ప్రజలకున్న బాకీ గురించి మైలార్ దేవుపల్లి లో వివరిస్తున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

# కాలనీలలో కార్పొరేటర్ పర్యటన

బుద్వేల్, అక్టోబరు 8 (నమస్తే ఉదయం):రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మైలార్దేవుపల్లి డివిజన్ శాంతినగర్, వాసవి కాలనీ లో లో తట్టు ప్రాంతాలలో ఉన్న ఇండ్లలోకి వరద నీరు వచ్చిందని తెలుసుకుని బుధవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆ బస్తీలలో పర్యటించారు. మాన్ సూన్ సిబ్బంది కాలనీలో నీరు నిల్వ ఉండకుండ పనులు చేయాలని సూచిం చారు. వర్షాలు పడప్పుడు వరద నీరు బస్తీలు, కాలనీ లకు రాకుండ వాటిని మళ్లించాలని సూచనలు చేశారు.



శాంతి నగర్, వాసవీ కాలనీలలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



కాలనీలు, బస్తీలలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు బస్తీలు, కాలనీలలో పర్యటించి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, మన్మోహన్రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, రఘు, మహ్మద్ షకీల్, మజహార్, అడికె శివ, హనుమంతరెడ్డి, జిహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మా మూర్తి, హరీశ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడలో డిఎండి కేవలం ప్రారంభిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌తో అభివృద్ధిపై దృష్టి సారించాలి

### ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,అక్టోబర్08(నమస్తే ఉదయం)యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి నలుగురికి ఉపాధిని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ గ్రామంలో డీఎస్డీ కేఫ్ అండ్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ఇలాంటి స్వయం ఉపాధి వ్యాపారాలను ఆశ్రయించాలన్నారు.స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు,రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యాభ్యాసం పూర్తికాగానే యువత సృజనాత్మకంగా ఆలోచిస్తూ నూతన వ్యాపార అవకాశాలపై దృష్టి సారించాలన్నారు.



సహర్ష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, సభ్యులు

## ఘనంగా సహర్ష్ జన్మదిన వేడుకలు

బుద్వేల్, అక్టోబరు 8(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్ , స్వప్న ల రెండవ కుమారుడు సహర్ష్ ద్వితీయ జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం ఆరాంఘర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం మధ్యలో ఉన్న డిజైర్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. సహర్ష్ నానమ్మ లలిత ఆశీస్సులతో జరిగిన జన్మదిన వేడుకలలో గంగాధర్, స్వప్న ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. మాస్టర్ సహర్ష్ ను ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.



సహర్ష్



వ్యవసాయ విశ్వవిద్యాలయం లో నూతనంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు లో టికెట్ తీసుకుంటున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

## వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కోఠికి 94పి ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం

బుద్వేల్ అక్టోబరు 8 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ నుంచి ప్రేమావతిపేట్ మీదుగా కోఠి వరకు 95పి ఆర్టీసీ సర్వీసులను బుధవారం ప్రారంభించారు. ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఎం. రాజశేఖర్, రీజినల్ మేనేజర్ సుధ పరిమళలు వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ అల్ట్రాస్ జానయ్య, రిజిసా రీర్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్ తో కలసి పునరుద్ధరించిన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, 60 సంవత్సరాలుగా అందుబాటులో ఉన్న ఆర్టీసీ సర్వీసులను 2019లో అప్పటి వ్యవసాయ వర్శిటీ అధికారుల కారణం గా ఆపివేశారన్నారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వ్యవసాయ వర్శిటీ వీసీ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అరిసీ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి తిరిగి బస్సు సర్వీసులను పునరుద్ధరించడానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కోఠి వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించడానికి సహకరించిన ఆ సంస్థ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ప్రస్తుత ఎండీ వై.నాగిరెడ్డిలకు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజరు బి.క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733